


# ఏయూ లుక్స్
తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 2001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooksvizag2019@gmail.com
ఫోన్ : 0891-2844000

August 06 - 12, 2023

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan

సంపుటి : 2 | సంచిక : 78 | పేజీలు : 6

# యూనివర్సిటీలో వనయజ్ఞం





## ప్రత్యేక శిబిరాలు ద్వారా మొక్కలు నాటుతున్న వర్సిటీ శ్రేణులు
## ఏయూ బ్యూటిఫికేషన్ అండ్ సానిటేషన్ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు
## త్వరలో మరిన్ని శిబిరాలు నిర్వహణకు కార్యాచరణ

**ఏయూ న్యూస్, ఆగస్టు :** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమం యజ్ఞంలా సాగుతోంది. వర్సిటీలోని అన్ని కళాశాల పరిధిలో ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టారు. జులై ప్రారంభం నుంచి వర్సిటీలో పెద్ద ఎత్తున ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 40 రకాల మొక్కలను దశల వారిగా వర్సిటీ వ్యాప్తంగా నాటుతున్నారు. ఇందులో ప్రధానంగా మారేడు, రామాఫలం, వేప, దేవకాంచనం, మోదుగ, బోటిల్‌బ్రాష్, పొన్న, రేలా, అలోవుడ్ ట్రీ, బటన్‌వుడ్, నాగమల్లి ,తురాయి, మర్రి, రావి, అడవిజువ్వి, జక్రాండా, వరగోగు, వెలగ, సంపంగ, కాడమల్లి, పొగడ, కాదంబ, ఉసిరి, అశోక, గానుగ, జమ్మి, జామ, ఆఫ్రికన్ తులీబ్, మహాగని, వాటర్ యాపిల్, నేరేడు, ఎల్లోటభీబియా, క్యుబన్ పింక్, ఫింక్ టభీబియా, తెల్లమద్ది, స్పైనీ బుషిడ, గంగరావి, రేగు వంటి రకాలకు చెందిన వెయ్యి మొక్కలను ఇప్పటికే వర్సిటీ వ్యాప్తంగా నాటారు. ప్రధానంగా ఇంజి నీరింగ్ కాలేజ్ గ్రౌండ్, కంప్యూటర్ సైన్స్ డిపార్టు మెంట్, పొలమాంబ టెంపుల్ దరి మెటా హాస్టల్, సమత హాస్టల్ నుంచి

తరువాయి 2లో

# ఘనంగా మేరీ మాటీ–మేరా దేశ్

## పండ్ల మొక్కలు నాటిన ఏయూ విద్యార్థులు
## దేశాన్ని ప్రేమించండి.. ప్రకృతిని పరిరక్షించండి..
## విద్యార్థులకు వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి పిలుపు

**ఏయూ న్యూస్, ఆగస్టు :** అమరవీరుల గౌరవార్థం కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చిన మేరీ మాటీ–మేరా దేశ్ కార్యక్రమాన్ని ఆంధ్రవిశ్వ విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇటీవల నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో వర్సిటీ విద్యార్థులు, ఉద్యోగులు, ఆచార్యులు పెద్ద ఎత్తున భాగస్వాములయ్యారు. ఈ కార్య క్రమంలో వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగం పక్కనేవున్న ప్రాంగణంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. తొలుత వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి విద్యార్థులు, ఉద్యోగులు, త్రివిధ దళాల మాజీ ఉద్యోగులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ దేశాన్ని ప్రేమించడం, ప్రకృతిని పరిరక్షించడం యువత అలవరచు కోవాలన్నారు. ఈ దిశగా విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. దేశం ప్రథమం అనే భావన యువత కలిగివుండాలన్నారు. దేశ భద్రత, దేశ ప్రగతి ఎంతో ముఖ్యమన్నారు.

తరువాయి 4 లో



# ఉద్యోగ సన్నద్ధతకు 'మేక్ యువర్ సెల్ఫ్ కార్పోరేట్ రెడీ'




**ఏయూ న్యూస్, ఆగస్టు :** ఆంధ్రయూనివర్సిటీ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో కామర్స్ , హెచ్‌ఆర్‌ఎం విద్యార్థుల ఉద్యోగ సన్నద్ధత కోసం "మేక్ యువర్ సెల్ఫ్ కార్పోరేట్ రెడీ" అంశంపై నాలుగు రోజుల వర్క్‌షాప్ నిర్వహించారు. విభాగ సమావేశ మందిరంలో ఈ వర్కుషాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌కు రిసోర్స్ పర్సన్స్‌గా రూబికాన్‌కు చెందిన అమర్ నాగేంద్ర, పల్లవి, కోమలి వ్యవహారించారు.

తరువాయి 3 లో

# వైవిధ్యమైన నైపుణ్యం ఏయూ విద్యార్థుల సొంతం

## ఐఐఎం విశాఖపట్నం డైరెక్టర్ ఆచార్య ఎం.చంద్రశేఖర్
## ఘనంగా ఏయూ సిబ్ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**ఏయూ న్యూస్, ఆగస్టు :** వైవిధ్యమైన నైపుణ్యం ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యార్థుల సొంతమని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విశాఖపట్నం డైరెక్టర్ ఆచార్య ఎం.చంద్రశేఖర్ అన్నారు. ఏయూ స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ (ఏయూ సిబ్) ప్రాంగణంలో బీబీఏ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆచార్య ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ పుస్తక జ్ఞానాన్ని సాధించడం కష్టతరమైన విషయం కాదన్నారు. నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులు సామాజిక అవసరాకలకు అనుగుణంగా నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలనిన్నారు. నేర్చుకోవాలనే తపన విద్యార్థుల విజయానికి తొలి మెట్టుగా నిలుస్తుందన్నారు. సృజనాత్మకంగా పనిచేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. సామాజిక విలువలు, వ్యవస్థలను గౌరవించడం యువత నేర్చుకోవాలన్నారు. శతాబ్దానికి చేరువవుతున్న ఏయూ ఎంతో మంది గొప్ప నాయకులను, విద్యావేత్తలను దేశానికి అందించిందన్నారు. మూడు సంవత్సరాల వర్సిటీలో చేర్చుకున్న జ్ఞానం, పొందిన అనుభవాలను నిత్యం

తరువాయి 5లో









# యూనివర్సిటీలో వనయజ్ఞం

▶▶ మొదటి పేజీ తరువాయి

శివాజీపాలెం ఇంటర్నేషనల్ హాస్టల్ సముదాయంలో ఎక్కువగా మొక్కలను నాటారు. దీంతో పాటు ఏయూ సౌత్ క్యాంపస్‌లోని పలు ప్రాంతాల్లోను, రహదారులను ఆనుకొని మొక్కలు నాటే కార్యక్రమం విస్తృతంగా జరుగుతోంది.

## తులసి వనం..

ఐదు రకాల తులసి మొక్కలతో కూడిన 'పంచతులసి వనం' ఆంధ్ర విశ్వ విద్యాలయంలో తొలిసారి ఏర్పాటు చేశారు. ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ కార్యాలయం దరి షిష్టిపూర్తి మహాల్ పక్కన ఈ వనాన్ని తీర్చిదిద్దారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఏయూ బ్యుటిఫికేషన్ అండ్ సానిటేషన్ విభాగం ఆధ్వర్యంలో ఈ వనం నిర్మాణం జరిగింది. ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని ఒకేసారి అందరిచేత ఆయా తులసి మొక్కలను నాటించారు.

## మరో వెయ్యి నాటేందుకు రంగం సిద్ధం..

ప్రస్తుత జరుగుతున్న వనయజ్ఞనానికి మరింత బలం చేకూర్చే విధంగా బ్యుటిఫికేషన్ అండ్ సానిటేషన్ విభాగం కార్యచరణ సిద్ధం చేస్తోంది. ప్రధానంగా వర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల గ్రౌండ్ చుట్టూ, పరిసర ప్రాంతాల్లో వెయ్యి మొక్కలు నాటాలని భావిస్తున్నారు. వర్సిటీ గ్రౌండ్ అభివృద్ధిలో భాగంగా కొన్ని చోట్ల మొక్కలకు నష్టం కలిగిన నేపథ్యంలో ఈ ఏడాది భారీ స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమానికి ఏయూ బ్యుటిఫికేషన్ అండ్ సానిటేషన్ విభాగం నడుం భిగించింది. తొలగించిన మొక్కల స్థానంలో వంద రెట్లు ఎక్కువగా మొక్కలు నాటాలని సూచించిన వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా కార్యచరణ రూపొందించి అమలు చేస్తోంది. ఇప్పటికే వర్సిటీలో వేల మొక్కలు నాటారు. దీనిలో వర్సిటీలోని ఉద్యోగ, విద్యార్థి వర్గాలు భాగస్వామిగా నిలుస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ విశేషాలతో కూడిన ప్రతి కార్యక్రమంలోను మొక్కలు నాటుతూ వర్సిటీ వర్గాలు ఆదర్శంగా నిలుస్తున్నాయి.

## ఫలాలతో ప్రత్యేక వనం..;

మేరీ మాటీ – మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా 75 ఫలాలతో కూడిన ప్రత్యేక వనాన్ని ఏయూ బ్యుటిఫికేషన్ అండ్ సానిటేషన్ విభాగం, ఎన్ఎస్ఎస్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో అందుబాటులోకి తెచ్చారు. ఏయూ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగం పరిసరాల్లో ఈ వనాన్ని ఏర్పాటు చేశారు. మామిడి, జామ, వాటర్ యాపిల్, సపోట, నేరేడు రకాలకు చెందిన 75 వరకు మొక్కల ఈ వనంలో నాటారు. ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ కార్యకర్తల, త్రివిధ దళాలకు చెందిన మాజీ సైనికుల సమక్షంలో ఈ మొక్కలను నాటారు. ఇందులో భాగంగా



వీరోంక వందన్ నినాదంతో త్రివిధ దళాశాలకు చెందిన మాజీ సైనికులను వీసీ ప్రసాదరెడ్డి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏయూ ఆచార్యులు, విద్యార్థులు కూడా భాగస్వాములయ్యారు.











# ఏయూలో పీజీ కోర్సులకు.. క్రేజ్...

**అవసరాలకు అనుగుణంగా ఏయూలో నూతన కోర్సులు**
**డిమాండ్‌కు అనుగుణంగా విభాగాలలో సీట్ల పెంపు**
**ఆర్ట్స్ విద్యార్థులకు సైతం లక్షల రూపాయల వేతనాలు**
**ఏయూలో ఉన్నత విద్యకు విదేశీయులు సైతం ఆసక్తి**
**ప్లేస్మెంట్స్ భారీగా పెరగడంతో ప్రవేశాలకు పెరిగిన భారీ డిమాండ్**






**ఏయూ న్యూస్, ఆగస్టు :** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో పీజీ కోర్సులకు డిమాండ్ ప్రతీసంవత్సరం పెరుగుతూ వస్తోంది. ఆర్ట్స్, సైన్స్ కోర్సుల్లో ప్రవేశాలు పూర్తిస్థాయిలో జరుగుతున్నాయి. డిమాండ్ కి అనుగుణంగా సైన్స్ కోర్సుల్లో సీట్లను సైతం పెంపుదల చేసి ప్రవేశాలు కల్పిస్తున్నారు. గత మూడు సంవత్సరాలుగా వర్సిటీలో ప్లేస్మెంట్స్ నిర్వహణ, ఆర్ట్స్, సైన్స్ కోర్సుల విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యార్థులకు ధీటుగా భారీ వేతనాలతో ఉద్యోగ అవకాశాలు లభిస్తుండటంతో పీజీ కోర్సుల్లో ప్రవేశాల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో భారతీయ విద్యార్థులతో పాటు పెద్ద సంఖ్యలో విదేశీ విద్యార్థులు సైతం ఉన్నత విద్యను అభ్యసించడానికి ఆసక్తి చూపుతున్నారు. అత్యున్నత ప్రమాణాలతో అధునాతన మౌలిక వసతులతో విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేస్తున్న విధానమే దీనికి ప్రధాన కారణంగా నిలుస్తోంది. ఆచార్య పీ వి జి డి ప్రసాద్ రెడ్డి దార్శనిక నిర్ణయాలు వర్సిటీకి మంచి పేరు ప్రతిష్టలను తీసుకువస్తున్నాయి.

**సైన్స్ కోర్స్ లకు భారీ డిమాండ్....**

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో సైన్స్ కోర్సులకు భారీ డిమాండ్ ఉంది. రాష్ట్రవ్యాప్తంగా అత్యంత ప్రతిభ కలిగిన విద్యార్థులు మాత్రమే ఇక్కడ ప్రవేశాలు పొందడం జరుగుతుంది. సైన్స్ కళాశాల పరిధిలో 30 కోర్సులను నిర్వహిస్తున్నారు. వీటిలో ఉపాధి అవకాశాలు, డిమాండ్ అధికంగా ఉన్న స్టాటస్టిక్స్ విభాగంలో 40, బోటనీలో 40, బయోటెక్నాలజీ, ఆర్గానిక్ కెమిస్ట్రీ కోర్సుల్లో 20, అనలిటికల్ కెమిస్ట్రీ,మైక్రోబయాలజీ 15, జువాలజీ, ఫిజికల్ కెమిస్ట్రీ, మెరైన్ బయోటెక్నాలజీ, ఇనార్గానిక్ కెమిస్ట్రీ, ఫుడ్-న్యూట్రిషన్, డైటిక్స్ లో 10 సీట్లు పెంచారు.


- పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా గత సంవత్సరం నూతన విద్యావిధానానికి అనుగుణంగా మల్టీ ఎంట్రీ, మల్టీ ఎగ్జిట్ విధానంలో ఐదు సంవత్సరాల కాలవ్యవధి కలిగిన ఫుడ్ సైన్స్, టెక్నాలజీ కోర్సును ప్రారంభించి, విజయవంతంగా నిర్వహిస్తున్నారు.
- ఏయూలో ఆచార్యుల కొరతను అధిగమించే విధంగా అధికారుల సఫలీకృతులయ్యారు. దీనిలో భాగంగా యూజీసీ సూచించిన విధంగా కేంద్రీయ విశ్వవిద్యాలయాల తరహాలో హానరరీ ప్రొఫెసర్, అడ్జంక్ట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ ఆన్ ప్రాక్టీస్లను తీసుకోవడం జరిగింది.
- పోస్ట్ డాక్టరల్ ఫెలో(పిడిఎఫ్) కలిగిన వారిని బోధనలో వినియోగిస్తున్నారు.
- యూజీసీ అందించిన అసిస్టెంట్ ప్రొఫెసర్లు సైతం ఏయూలో పనిచేస్తున్నారు.
- సైన్స్ కళాశాల పరిధిలో 82 శాతానికి పైగా విద్యార్థులు ఉపాధి అవకశాలు సాధించారు. ప్రత్యేకంగా కెమిస్ట్రీ కోర్సులో శతశాతం ఉద్యోగాలు సాధిస్తున్నారు.
- సిలబస్ లో కాలానుగుణంగా మార్పు చేయడం, రెండు మూక్ కోర్సులు, రెండు యాడెడ్ కోర్సులు, ఇంటర్న్ షిప్‌లో భాగం చేసింది. మేధోహక్కులు(ఐపిఆర్) వంటివి దీనిలో ఉన్నాయి.
- అధునాతన ప్రయోగశాలలు, ఉపకరణాలు విద్యార్థులకు ఉపయుక్తంగా నిలుస్తున్నాయి

**ఆర్ట్స్ కోర్సులకు ఆదరణ అదరహో..**

గడచిన మూడు సంవత్సరాల కాలంలో ఆర్ట్స్ కోర్సులకు ఆదరణ పెరుగుతూ వస్తోంది. చరిత్ర, అర్థశాస్త్రం, పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ వంటి కోర్సులకు పూర్తిస్థాయిలో ప్రవేశాలు జరుగుతున్నాయి.

- డిగ్రీ కళాశాలల నుంచి డిప్యుటేషన్ పై వచ్చిన అధ్యాపకులతో ఆర్ట్స్ కళాశాలలో ఆచార్యుల కొరత కొంత వరకు తీరింది
- బోధన, పరిశోధన, పరిపాలనా సంబంధ అంశాలలో వీరు చురుకైన భూమిక పోషిస్తున్నారు
- గతంలో లేని విధంగా ఆర్ట్స్ కళాశాల విద్యార్థులకు సైతం మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి.
- పీజీ కోర్సుల్లో పరిశీలిస్తే ఎంబిఏ విద్యార్థికి అత్యధికంగా రూ 15 లక్షల వేతనంతో ఉద్యోగం లభించింది. లైబ్రరీ సైన్స్, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్,హిస్టరీ, ఎడ్యుకేషన వంటి విభాగాల విద్యార్థులకు సైతం రూ.3 నుంచి 14 లక్షల వరకు వార్షిక వేతనాలతో మెరుగైన ఉపాధి అవకాశాలు లభించాయి
- ఏయూలో పీజీ కోర్సులను అభ్యశించడానికి పెద్దసంఖ్యలో విదేశీ విద్యార్థులు సైతం ఆసక్తి చూపుతున్నారు.

## డిమాండ్ గణనీయంగా పెరుగతోంది...



ఏయూలో సైన్స్ కోర్సులకు డిమాండ్ గణనీయంగా పెరుగుతోంది. దీన దృష్టిలో ఉంచుకుని ఎక్కువమంది పేద మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్యను పొందే విధంగా సీట్ల సంఖ్యను పెంచడం, మౌలిక వసతులు, హాస్టల్ వసతి ఏర్పాటు అధికారులు చేపడుతున్నారు.

**ఆచార్య కె.శ్రీనివాసరావు,**
ప్రిన్సిపాల్, సైన్స్, టెక్నాలజీ కళాశాల, ఏయూ

## ఆర్ట్స్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు పెరిగాయి...



ఆర్ట్స్ కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పనపై ఏయూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించారు. దీనిలో భాగంగా ప్రత్యేకంగా ప్లేస్మెంట్ అధికారిని నియమించి ఉపాధి అవకాశాలను పెంచారు. ఈ సంవత్సరం 15 లక్షలకు పైగా వార్షిక వేతనంతో పదుల సంఖ్యలో విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక కావడం డిమాండ్ ను మరింత పెంచుతుంది.

**ఆచార్య ఏ.నరసింహా రావు,** ప్రిన్సిపాల్, ఆర్ట్స్,కామర్స్ కళాశాల, ఏయూ

## ఉద్యోగ సన్నద్ధతకు 'మేక్ యువర్ సెల్ఫ్ కార్పోరేట్ రెడీ'

▶▶ మొదటి పేజీ తరువాయి

గత నాలుగు రోజులు పాటు విద్యార్థులకు ఇంటర్వ్యూ స్కిల్స్, గ్రూప్ డిస్కషన్స్ మాక్ ఇంటర్వ్యూలు, స్పాట్ అనాలిసిస్, సెల్ఫ్ ఇంట్రడక్షన్ తదితర స్కిల్ డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ నిర్వహించారు. ఏయూ రిజిస్ట్రార్, ప్రొఫెసర్ వి.కృష్ణమోహన్ ముఖ్య అతిథిగా హాజరై, రిసోర్స్ పర్సన్‌లను అభినందించి సత్కరించారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నైపుణ్యాన్ని అందిపుచ్చుకొని జాబ్ మార్కెట్‌లో విద్యార్థులు ఉన్నతంగా నిలవాలన్నారు. ఈ దిశగా ప్లేస్‌మెంట్ ఆఫీసర్లు వీఆర్ రెడ్డి, మోహన్ గణేష్, రూబికాన్ సంస్థల కృషిని అభినందించారు. విద్యార్థుల మధ్య సమూహంగా చర్చించడం ద్వారా అనేక అంశాలపై అవగాహన, పట్టు లభిస్తాయన్నారు. ఇతరుల ఆలోచనలను అర్థం చేసుకోవడం, వాటిని అంగీకరించడం లేక అంగీకరించకపోవడం వంటి విషయాలను నేర్చుకోగలుగుతారన్నారు. ఈ విధంగా పూర్తి వ్యక్తిత్వ వికాసంతో మంచి ఉద్యోగ అవకాశాలను సాధించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణపై ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణమోహన్, ఆచార్య జాలాది రవిలకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. డిపార్ట్‌మెంట్‌ప్లేస్‌మెంట్ అధికారి ఆచార్య ఎన్.సాంబశివరావు అధ్యాపకులు ఆచార్య ప్రభాకర్, డాక్టర్ సుబ్బయ్య, డాక్టర్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్‌లో ఏయూ స్నాతకోత్సవం

**ఏయూ న్యూస్, ఆగస్టు :** ఆంధ్రావిశ్వవిద్యాలయం స్నాతకోత్సవం సెంప్టెంబర్‌లో నిర్వహించనున్నారు. ఈ మేరకు ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ ఇటీవల ప్రకటనలో విడుదల చేశారు 2017-18, 2018-19, 2019-20 2020-21 విద్యా సంవత్సరాలకు సంబందించి 87,88,89,90వ స్నాతకోత్సవాలను ఒకేసారి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ స్నాతకోత్సవంలో డిగ్రీ పట్టాలు పొందగోరు విద్యార్థులు ఈ నెల 22 లో గా అభ్యర్థులు ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# విత్తనాలు సేకరిద్దాం.. సహజవనాలు నిర్మిద్దాం..!

**ఏయూ సోషల్ వర్కు విభాగాధిపతి డాక్టర్ ఎస్ హరినాథ్**



**ఏయూ న్యూస్, ఆగస్టు :** విత్తనాలు సేకరిద్దాం, సహజ వనాలు పెంచుదాం అని ఏయూ సోషల్ వర్క్ విభాగాధిపతి డాక్టర్ ఎస్ హరినాథ్ పిలుపునిచ్చారు. ఇటీవల ఆ విభాగం, గ్రీన్ క్లైమేట్ టీమ్ ఎన్జీఓ సంయుక్తంగా విత్తనాలు సేకరణ కార్యక్రమాన్ని నిర్వహింయి. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఏ విత్తనం వృథా కాకుండా కాపాడాలని అన్నారు. ఏయూ లో అనేక రకాల చెట్లు ఉన్నాయని వాటిని వినియోగించి సామాజిక వనాలు పెంచడానికి గ్రీన్ క్లైమేట్ టీమ్ ఎన్‌జిఓ తో కలసి కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరు పర్యావరణహితంగా జీవించాలని కోరారు. ఆక్సిజన్ శాతం తగ్గిపోతున్న తరుణంలో అత్యధికంగా సామాజిక వనాలు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. పచ్చదనం పెంపొందించడం ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఇందులో భాగంగా తమ విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొటానికల్ అడ్వైజర్ డాక్టర్ ప్రకాష్ రావు మాట్లాడుతూ ఏయూ లో చాలా రకాల అరుదైన జాతులకు చెందిన మొక్కలు ఉన్నాయన్నారు. పర్యావరణ వ్యాప్తికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అత్యధికంగా విత్తనాలు వృధా అవుతున్నాయని అవన్నీ మొలకెత్తించేందుకు గ్రీన్ క్లైమేట్ టీం సీడ్ బాల్స్ తయారు చేసే విధానాన్ని అమలు చేస్తుందన్నారు. దీనివల్ల సామాజిక వనాలు అధికంగా పెరుగుతాయని వివరించారు. ఏయు బ్యూటీఫికేషన్ అండ్ శానిటేషన్ ఇంచార్జ్ శ్రీధర్ బాబు మాట్లాడుతూ చాలా రకాల విత్తనాలు వినియోగించి, సీడ్ బాల్స్ తయారుచేసి కొండల మీద వేయడం, పడవేయడం ద్వారా అనేక రకాల చెట్లను పెంపొందించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం వ్యవస్థాపక కార్యదర్శి జే వి రత్నం, పలువురు విద్యార్థులు పాల్గొని మాట్లాడారు.

## జర్నలిజం విద్యార్థులు
# వర్సిటీ ప్రగతిలో భాగస్వాములు కావాలి



**ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి**
**విద్యార్థులకు పలు అంశాలపై దిశానిర్దేశం**

**ఏయూ న్యూస్, ఆగస్టు :** ఆంధ్రవిశ్వవిద్యాలయం జర్నలిజం విభాగ విద్యార్థులు వర్సిటీ ప్రగతి ప్రచారంలో భాగస్వాములు కావాలని వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి సూచించారు. ఇటీవల తన కార్యాలయంలో జర్నలిజం విభాగ విద్యార్థులతో ఆయన ఇంట్రాక్ట్ అయ్యారు. మీడియా రంగంలో చోటుచుసుకుంటున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలు, సామర్థ్యాలను పెంపొందించు కోవాలన్నారు. జర్నలిజం కోర్సు పూర్తిచేసే నాటికి పూర్తి జ్ఞానంతో విద్యార్థులు బయటకు వెళ్లాలన్నారు. జర్నలిజం పూర్తిచేసిన విద్యార్థులు స్టార్టప్ సంస్థలను ప్రారంభిస్తే వర్సిటీ వారికి సహకారం అందిస్తుందన్నారు. ఏయూ స్టార్టప్ ఇంకుబేషన్ సెంటర్ ద్వారా అవసరమైన వసతులు, మార్గదర్శకం సైతం అందించడం జరుగుతుందన్నారు. ఏయూ నిర్వహిస్తున్న 'ఏయూ లుక్స్' వీక్లీ సంచిక రూపకల్పనలో జర్నలిజం విద్యార్థులు భాగస్వాములు కావాలన్నారు. ఏయూ లుక్స్ ద్వారా వర్సిటీ సామర్థ్యాలను, ఖ్యాతిని బయట సమాజానికి తెలియజేయడంలో సమిధలుగా నిలవాలన్నారు. జర్నలిజంపై విజ్ఞానం పెంచుకోవడంతో పాటు వర్సిటీకి సేవలు అందించే అవకాశం జర్నలిజం విద్యార్థులకు ఏయూ లుక్స్ ద్వారా లభిస్తుందన్నారు. త్వరలో వంద ఏళ్ల వేడుకకు ఏయూ చేరువవుతున్న నేపధ్యంలో వర్సిటీ ప్రగతి ప్రచారంలో విద్యార్థులు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. ప్రతీ విద్యార్థి ఏయూ కళాశాలలు, పూర్వవిద్యార్థులకు సంబంధించిన ఆసక్తికర కథనాలు రాయాలన్నారు. ఏయూ లుక్స్‌ను ఆకర్షిణీయంగా, ఉన్నత ప్రమాణాలతో తీర్చిదిద్దే బాధ్యతను విద్యార్థులంతా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ వినయకుమార్, మీడియా రిలేషన్స్ డీన్ ఆచార్య చల్లా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సమాజాన్ని మార్చే గురుతర బాధ్యత అధ్యాపకులదే



**ఏయూ న్యూస్, ఆగస్టు :** సమాజాన్ని మార్చే శక్తి అధ్యాపకుల సొంతమని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ అన్నారు. ఇటీవల ఏయూ హెచ్ఆర్‌డిసి కేంద్రంలో నిర్వహిస్తున్న ఫ్యాకల్టీ ఇండక్షన్ ప్రోగ్రాం ముగింపు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ కృష్ణమోహన్ మాట్లాడుతూ సామాజిక అభివృద్ధికి దోహదకారి అధ్యాపకులు నిలవాలన్నారు. విద్యార్థిలో లోపాలను ఎత్తిచూపకుండా వారిని సరిదిద్దే బాధ్యత పూర్తి స్థాయిలో నిర్వర్తించాలన్నారు. అధ్యాపకులు సామాజిక ఇంజనీర్లుగా నిలుస్తారన్నారు. భావిభారత పౌరులను తీర్చిదిద్దే గురుతర బాధ్యత అధ్యాపకులపై ఉందన్నారు. తల్లిదండ్రుల తరువాత అంతటి గౌరవం గురువుకే దక్కుతుందన్నారు. భారత్ విశ్వగురువుగా మారాలని ప్రధాని నరేంద్రమోదీ ఆకాంక్షిస్తున్నారని, ఈ దిశగా యువతను తీర్చిదిద్దే బాధ్యత నేటితరం అధ్యాపకులపై ఉందన్నారు. ప్రతీ అధ్యాపకునికి నిజమైన సంపదగా నిలిచేది ఉన్నతంగా ఎదిగిన విద్యార్థులేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్ట్‌లో విద్యార్థులను భాగస్వాములను చేస్తూ సమాజంతో అనుసంధానం చేయాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఆర్‌డిసి కేంద్రం సంచాలకులు ఆచార్య టి.వి. కృష్ణ, ఆచార్య ఎన్.ఏ.డి. పాల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం శిక్షణ పూర్తిచేసుకున్న 21 మంది అధ్యాపకులకు సర్టిఫికేట్లను ప్రధానం చేశారు.

# అంతర్జాతీయ విద్యార్థిణులకు సత్కారం





**ఏయూ న్యూస్, ఆగస్టు :** ఆంధ్రా యూనివర్శిటీలో పలువురు అంతర్జాతీయ విద్యార్థులు పోస్ట్ గ్రాడ్యుయేట్, అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులను విజయవంతంగా పూర్తి చేశారు. వివిధ దేశాల నుండి వచ్చిన వీరు దేశీయ వాతావరణంలో ఉన్నత విద్యను అభ్యసించడంలో తమ అంకితభావాన్ని, కృషిని ప్రదర్శించారు. విభిన్న విద్యా నేపథ్యాలు, సాంస్కృతిక అనుభవాలును అవగాహన చేసుకున్నారు. తమ కోర్సులను విజయవంతంగా పూర్తి చేయడం వారి వ్యక్తిగత ఎదుగుదలతో పాటు అభివృద్ధికి దోహదపడనుంది. విద్యార్థుల దృఢత్వం, అధ్యాపకుల మార్గదర్శకత్వం విశ్వవిద్యాలయ వనరులు వారు సవాళ్లను అధిగమించి వారి విద్యా లక్ష్యాలను సాధించగలిగారనడానికి ఇది నిదర్శనం. అంతర్జాతీయ విద్యార్థుల విజయాలు ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రపంచ ఖ్యాతిని పెంపొందించడానికి ఉన్నత విద్య పరిశోధనలకు కేంద్రంగా దాని స్థానాన్ని బలోపేతం చేయడానికి కూడా దోహదం పడ్డాయి. ఈ విద్యార్థులు వారి స్వదేశాలకు తిరిగి వెళ్లినప్పుడు, వారు తమ డిగ్రీలను మాత్రమే కాకుండా వారితో పాటు వారితో పాటు వారి కమ్యూనిటీలు మరియు వెలుపల సానుకూల ప్రభావాన్ని చూపే విజ్ఞానం, అనుభవాలును విద్యా సంపదను కూడా తీసుకువెళుతున్నారు. విద్యార్థుల విజయగాథ ఆంధ్ర విశ్వవిద్యాలయంలో విద్యను అభ్యసించాలనుకునే భావి అంతర్జాతీయ విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుంది. ఆంధ్రా యూనివర్శిటీలో అంతర్జాతీయ విద్యార్థులు పీజీ, యూజీ కోర్సులను విజయవంతంగా పూర్తి చేయడం పట్ల ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తోపాటు వివిధ విభాగాల ఆచార్యులు కూడా విదేశీ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. విద్యార్థుల కృషి, పట్టుదలతో పిజి యూజీ కోర్సులు పూర్తిచేసి వారి దేశాలకు తిరిగి వెళ్లడం ఎంతో శుభపరిణామంగా తెలిపారు. విద్యార్థులు సాధించిన విజయాలను పురస్కరించుకుని ఏయూ మహిళా అంతర్జాతీయ హాస్టల్ వార్డెన్ ఆచార్య రాజమాణిక్యం ఆధ్వర్యంలో ప్రత్యేక సన్మానం వీడ్కోలు నిర్వహించారు. విద్యార్థులు అపూర్వ సత్కారం మిగాతా విద్యార్థులతో చేయించారు. వివిధ దేశాల విద్యార్థులు వీడ్కోలు పలికిన వారిలో నమీబియాకు చెందిన సల్మీత్ చితుంబ తుకోషా - ఎంఎస్సీ గణాంకాలు పూర్తి చేశారు. టాంజానియా నుండి గిల్లెస్ రాబిన్సన్ - ఎంఎస్సీ ఎన్విరాన్‌మెంట్ సైన్స్ పూర్తి చేసారు. ఎలినార్ట్ చిల్వా ఎం.ఎ సోషల్ వర్క్, గోనే ఫిలియన్ ఎం.కాం, బోట్స్వానా సూర్య సుల్తానా భి.ఫార్మశీ బంగ్లాదేష్, గుల్జాదా ఎం.ఎ ఇంగ్లీషు తుజుకుబిస్తాన్ డిగ్రీ లు పూర్తి చేసారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా వసతి గృహంలో ఒక వేడుకగా జరిగింది.

## ఘనంగా మేరీ మాటీ-మేరా దేశ్

మొదటి పేజీ తరువాయి

దేశ భక్తిని కలిగి ఉంటూ, దేశంకోసం పనిచేయాలని దిశా నిర్దేశం చేసారు. ప్రపంచానికి ఆదర్శంగా భారత్ నిలుస్తోందని, దేశానికి అతిపెద్ద వనరుగా యువత నిలుస్తున్నారన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని యువతరం సానుకూల ఆలోచనలు, ఉన్నత లక్ష్యాలతో ఎదగాలన్నారు. సమాజానికి, దేశానికి సేవ చేసే ఆలోచన విధానాన్ని కలిగి ఉండాలన్నారు. వర్సిటీలో పండ్ల మొక్కలు ప్రాంగణాన్ని అభివృద్ధి చేయడం అభినందనీయ మన్నారు. వివిధ రకాల పక్షులు వర్సిటీలో అధికంగా దర్శనమిస్తాయని, వాటికి ఆహారాన్ని అందించే విధంగా పండ్ల మొక్కలను నాటడం మంచి పరిణామమని వీసీ పేర్కొన్నారు. విద్యార్థులు ఒక్కో మొక్కను దత్తత తీసుకుని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు. ఆ ప్రాంగణంలో విద్యార్థులతో కలసి లక్ష్మణ ఫలం, రామాఫలం, సీతాఫలం, జామ, దాల్చిన, ఉసిరి, మారేడు, జమ్మి, గుగ్గిలం, పనస, వాటర్ యాపిల్, పారిజాతం తదితర మొక్కలను నాటారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా విశ్రాంత సైనికోద్యోగులను సత్కరించారు. విశ్రాంత త్రివిధ దళాల ఉద్యోగులు కండోర్ ఆర్.కె గోస్వామి, కల్నల్ వెంకట గణపతి, కెప్టెన్ దాడి నారాయణ రావు, సిపిఓ ఏ.వెంకట రమణ, సుభాన్ షేక్, నాయక్ సుబేదార్ శ్రీధర్ బాబులను వీసీ సత్కరించారు. దేశానికి వారు అందిస్తున్న సేవలను కొనియాడారు. అనంతరం విద్యార్థులతో ప్రకృతి పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య ఏ.నరసింహా రావు, టి.శోభశ్రీ, వి.విజయలక్ష్మి, ఎస్.కె. భట్టి, ఎస్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్, అకడమిక్ డీన్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, డీన్ ఆచార్య జి.వీర్రాజు, ఆచార్య జాలాది రవి, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ ప్రకాష్, విభాగాధిపతులు, ఆచార్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఉద్యానవనంలో నాటిన పలు పండ్ల మొక్కలను నగరానికి చెందిన కీర్తి పట్నాయక్, ఔషధ సుగంధ ద్రవ్యాల మొక్కలను గ్రీన్ క్లైమేట్ సంస్థ ప్రతినిధి జె.వి. రత్నంలు అందజేశారు.



## గద్దర్‌కు ఏయూ ఆచార్యులు నివాళి



**ఏయూ న్యూస్, ఆగస్టు :** ప్రజాగాయకుడు గద్దర్ మృతికి వర్సిటీ వర్గాలు ఘన నివాళులర్పించాయి. ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకున్న అనంతరం ఆనారోగ్య సమస్యతో మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ నేపధ్యంలో ఆయని మృతి పట్ల వర్సిటీ వర్గాలు సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఏయూలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయని చిత్రపటాన్ని వుంచి నివాళులర్పించారు. సందర్భంగా వర్సిటీ సీనియర్ ఆచార్యులు ఆచార్య అర్జున్, ఆచార్య వీర్రాజు, ఆచార్య జర్రా అప్పారావు, ఆచార్య మధుసుదన్ తదితరులు మాట్లాడుతూ తన పాటల ద్వారా గద్దర్ సమాజ చైతన్యానికి చేసిన కృషిని కొనియాడారు. ప్రజా యుద్ధనౌకగా పేరుగాంచిన ఆయన జీవితం ప్రజా చైతన్యానికే అంకితం చేశారన్నారు. ఈ కార్యకమ్రంలో వర్సిటీ పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈ వారం డాక్టరేట్లు



## కెమిస్ట్రీలో సురేష్‌కు డాక్టరేట్




**ఏయూ న్యూస్, ఆగస్టు :** ఆంధ్ర విశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, కెమిస్ట్రీ విభాగంలో పరిశోధన చేసిన డి. సురేష్‌కు ఏయూ డాక్టరేట్ లభించింది. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి చాంబర్‌లో సురేష్‌కు పిహెచ్‌డి ప్రొసీడింగ్ వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాదరెడ్డి అందించి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా ఏయూ కెమిస్ట్రీ విభాగం ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు సురేష్‌కు అభినందనలు తెలిపారు. అలాగే సురేష్ ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసారు.

## ఫిలాసఫీలో ఈశ్వరరావునకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, ఆగస్టు :** ఆంధ్ర విశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్, ఫిలాసఫీ విభాగంలో పరిశోధన చేసిన జి. ఈశ్వరరావునకు ఏయూ డాక్టరేట్ లభించింది. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఛాంబర్‌లో ఈశ్వరరావునకు పిహెచ్‌డి ప్రొసీడింగ్ అందించి వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి అభినందనలు తెలిపారు. ఆలాగే ఫిలాసఫీ విభాగంలో ఉన్న ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు కూడా ఈశ్వరరావు నకు అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాదరెడ్డి కి ఈశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.చ

## రాహుల్ పాల్‌కు ఏయూ డాక్టరేట్



**ఏయూ న్యూస్, ఆగస్టు :** ఆంధ్ర విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థి నిట్ట రాహుల్ పాల్ కి డాక్టరేట్ లభించింది. విభాగ ఆచార్యులు ఎస్.పల్లం శెట్టి పర్యవేక్షణలో "వి ఫ్రేమ్ వర్క్ టు ది పెర్ఫార్మెన్స్ ఆఫ్ సిక్స్ లో డబ్ల్యు పాన్ ఫర్ ఐ ఓ టి యూజింగ్ సాఫ్ట్ కంప్యూటింగ్ టెక్నిక్స్" అంశంపై జరిపిన పరిశోధనకు గాను డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఉత్తర్వులను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పి.వి.జి డి ప్రసాద్ రెడ్డి నుంచి రాహుల్ పాల్ స్వీకరించారు. ఈ సందర్భంగా రాహుల్ పాల్ ని విభాగ ఆచార్యులు, పరిశోధకులు అభినందించారు.

## ఆంగ్ల విభాగంలో మహేష్ కుమార్ కు డాక్టరేట్




**ఏయూ న్యూస్, ఆగస్టు :** ఆంధ్ర విశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్, ఆంగ్లవిభాగంలో పరిశోధన చేసిన ఎ. మహేష్ కుమార్ కు ఏయూ డాక్టరేట్ లభించింది. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఆయన చాంబర్‌లో మహేష్ కుమార్ కు పిహెచ్‌డి ప్రొసీడింగ్ అందించి అభినందనలు తెలిపారు. అలాగే ఇంగ్లీషు విభాగం ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు మహేష్ కుమార్ కు శుభాకాంక్షలు తెలియజేసారు. మహేష్ కుమార్ ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసారు.

## ఎకనామిక్స్‌లో శ్రీనివాస్‌కు డాక్టరేట్



**ఏయూ న్యూస్, ఆగస్టు :** ఆంధ్ర విశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్, ఎకనామిక్స్ విభాగంలో పరిశోధన చేసిన టి శ్రీనివాస్‌కు ఏయూ డాక్టరేట్ లభించింది. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి ఆయన ఛాంబర్‌లో శ్రీనివాస్ కు పిహెచ్‌డి ప్రొసీడింగ్ అందించి అభినందలు తెలిపారు. ఎకనామిక్స్ విభాగం ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా శ్రీనివాస్ ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసారు.

## లైబ్రరీ ఇన్ఫర్మేషన్ సైన్స్‌లో భవానికి డాక్టరేట్




**ఏయూ న్యూస్, ఆగస్టు :** ఆంధ్ర విశ్వవిద్యాలయం లైబ్రరీ ఇన్ఫర్మేషన్ సైన్స్ లో జి. భవాణికి ఏయూ డాక్టరేట్ లభించింది. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఆయన చాంబర్ లో భవానికి పిహెచ్‌డి ప్రొసీడింగ్ అందించి వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాదరెడ్డి అభినందనలు తెలిపారు. అలాగే విభాగం పరిశోధకులు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేసారు. అలాగే భవాణీ ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసారు.

# వైవిధ్యమైన నైపుణ్యం ఏయూ విద్యార్థుల సొంతం



మొదటి పేజీ తరువాయి

నేమరువేసుకోవాలన్నారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ అంతర్జాతీయంగా అత్యుత్తమ సామర్థ్యాలు కలిగిన వ్యాపారవేత్తలుగా ఏయూ సిబ్ విద్యార్థులు ఎదగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఏయూ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేయాలని సూచించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఏయూ సిబ్‌ను అభివృద్ధి చేశారన్నారు. విద్యార్థులు నేర్చుకున్న విజ్ఞానం, నాయకత్వ లక్షణాలు వారి అభ్యున్నతికి బాటలు వేస్తాయన్నారు. అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ధనుంజయరావు మాట్లాడుతూ బ్యాంకింగ్, ఇన్సురెన్స్, ట్రావెల్–టూరింజం, హాస్పటల్ అడ్మినిస్ట్రేషన్ విభాగాలలో బిబిఏ, ఎంబిఏ చేయడానికి విదేశీయులు ఆసక్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రత్యేక అతిధి విర్య పేరమిట ఎనర్జీ ఎం.డి అరుణ్ కిరన్ కార్తిక్ సుంకర మాట్లాడుతూ ఉపాధి అవకాశం కోసం ఎదురుచూడకుండా మనచుట్టూ ఉన్న అనేక సమస్యలకు పరిష్కారాలు అందించే దిశగా విద్యార్థులు పనిచేయాలన్నారు. ఉపాధి అవకాశాలను సృష్టించే స్థాయికి యువత ఎదగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏయూ సిబ్ డిప్యూటి డైరెక్టర్ డాక్టర్ ఎస్.సారబంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం అతిథులు ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణమోహన్ సమక్షంలో విద్యార్థులకు సర్టిఫీకేట్లు, ప్రతిభ పురస్కారాలను ప్రధానం చేశారు.



## ఎంపీఈడీ ప్రవేశాలకు ధృవపత్రాల పరిశీలన



**ఏయూ న్యూస్, ఆగస్టు :** ఎపిపిజిసెట్ స్పోర్ట్స్ సర్టిఫికేట్ వెరిఫికేషన్ ఏయూ వ్యాయామ విద్యా విబాగంలో ముగిసింది. ఎపి పిజిసెట్ 2023 సంబందించి ఎంపిఇడి విద్యార్థులు స్పోర్ట్స్ కేటగిరి ఆదారంగా ర్యాంకులు మంజూరు చేసేందుకు సర్టిఫికేట్ ఎచీవ్‌మెంట్ ఆధారంగా విద్యార్థుల సర్టిఫికేట్ వెరిఫికేషన్ జరిగింది. ఈ సందర్భంగా 274 మంది సర్టిఫికేట్ వెరిఫికేషన్ కు హాజరు కావల్సి ఉండగా 85 మంది విద్యార్థులు సర్టిఫికేట్స్‌ను వెరిఫికేషన్ చేసినట్లు ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ డైరెక్టర్ ఆచార్య ఎన్. విజయమోహన్ తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ ఆచార్య ఎ. పల్లవి, ఆచార్య నాగార్జు న విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా విభాగం పరిశోధక విద్యార్థికి అభినందన




**ఏయూ న్యూస్, ఆగస్టు :** ఏయూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగ పరిశోధక విద్యార్థి ఎన్‌పి సురేష్ బాబును విభాగ డైరెక్టర్ ఆచార్య ఎన్. విజయమోహన్, విభాగం హెడ్ ఆచార్య ఎ.పల్లవి అభినందించారు. నెల రోజుల పాటు పంజాబ్ లో సాయి క్రీడా శిక్షణా సంస్థలో క్రికెట్ లో ఎన్ఐఎస్ కోర్సు పూర్తి చేసిన సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆచార్య ఎన్.విజయమెహన్ మాట్లాడుతూ సురేష్ నేవీ లో వివిధ పదవులు నిర్వహించి ప్రస్తుతం ఏయూ వ్యాయామ విద్యా విభాగంలో పిహెచ్‌డ్ చేస్తున్న చేస్తున్నారన్నారు. అతను మరిన్ని ఉన్నత స్థానాలు అదిరోహించాలని ఆకాంక్షించారు.

## ఆదికవి నన్నయ్య వర్సిటీ రిజిస్ట్రార్‌గా ఆచార్య సుధాకర్



**ఏయూ న్యూస్, ఆగస్టు :** ఆదికవి నన్నయ్య యూనివర్శిటికి రిజిస్ట్రార్‌గా ఏ.యూ హూమన్ జెనిటిక్స్ విభాగం హెడ్ ఆచార్య హెచ్.జి. సుధాకర్ నియమిస్తూ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు అందాయి. ఆచార్య సుధాకర్ పిజి నుంచి పిహెచ్‌డి అవరకు ఏయూ లోనే చదివారు. ఎంఎస్సీ హ్యూమన్ జెనిటిక్స్, ఎంఇడి సైకాలజీ స్పెషల్, పిహెచ్‌డి కూడా ఏయూ లోచేసారు. ఆచార్య సుధాకర్ కు ఏయూలో 30 ఏళ్ళపాటు ఉపాధ్యాయులుగా సేవలు అందిస్తున్నారు. ఆచార్య సుధాకర్ బోధన పరిశోధన రంగాల్లో మంచి అనుభవం గుర్తింపు తెచ్చుకున్నారు. ఆచార్య సుధాకర్ దగ్గర 40 మంది పరిశోధకులు పరిశోధన చేసి పట్టాలు అందుకున్నారు. అలాగే 15 మంది ఎంఫిల్ కు గైడ్ గా వ్యహరించారు. పలు రీసెర్చ్ ప్రాజెక్టులు విజయవంతంగా నిర్వహించారు. విశాఖ మన్యంలో వివిధ ప్రాజెక్టులు నిర్వహిస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వివిధ సదస్సులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకున్నారు. ఏయూలో సమర్థ వంతంగా పలు ప్రాజెక్టులు నిర్వహించారు. స్టూడెంట్ ఎఫైర్స్ డీన్ గా, స్పెషల్ ఆఫీసర్ గాను, పరీక్షల డీన్, పలు పదవులు విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య ఎన్ విజయమోహన్ తోపాటు వివిధ విభాగాల ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు, సుధాకర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయ స్థాయిలో.. సత్తాచాటిన ఏయూ క్రీడాకారిణి



**ఏయూ న్యూస్, అగస్టు** విశాఖ యువతి ఆంధ్రాయూనివర్శిటి విద్యార్థిని యర్రాజి జ్యోతి మరోసారి అంతర్జాతీయ వేదికపై తన సత్తా చాటింది. వరల్డ్ యూనివర్శిటి క్రీడల్లో వందమీటర్ల హార్డిల్స్ లో మూడో స్థానంలో నిల్చి కాంశ్యపతకం సాదించారు. వందమీటర్ల హార్డిల్స్ 12.77 సెకన్ల లక్ష్యాన్ని చేదించి సరికొత్త జాతీయ రికార్డును సాదించింది. వరల్డ్ యూనివర్శిటి పోటీల్లో కాంశ్యపతకం సాదించినప్పటికీ ఫ్యారీస్ లో జరిగే 2024 ఒలింపిక్స్ లో 0.01 సెకన్ల వెనుకబడి ఒలింపిక్స్ కు అర్హత కోల్పోయారు. ఈసందర్భంగా జ్యోతి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరింత సాధన చేసి ఉన్నత ప్రతిభ సాదించి ఉన్నత స్థానాలను అదిరోహిస్తానన్నారు. ఈసందర్భంగా ఏయూ విద్యార్థి అయిన జ్యోతి ని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి, ఏయూ రెక్టార్ ఆచార్య కె. సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్ విజయమోహన్, వ్యాయామ విద్యా విభాగం హెడ్ ఆచార్య ఎ. పల్లవి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య ఎం. జేమ్స్ స్టీఫెన్, ఎడ్యుకేషన్ విభాగం హెడ్ ఆచార్య టి. షారోన్ రాజు అభినందనలు తెలిపారు.

## విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలి




**ఏయూ న్యూస్, ఆగస్టు :** ర్యాగింగ్ వలన అనేక అనర్థాలు కారణం అవుతాయని, విద్యార్థుల జీవితం కూడా అగమ్యగోచరం తయారవుతుందని ఏయూ డైరెక్టర్ ఆఫ్ అడ్మిసన్స్ ఆచార్య డి.వై. నాయుడు అన్నారు. శనివారం ఏయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రాంగణంలో యాంటీ ర్యాగింగ్ డే పురస్కరించుకుని సే నోటు ర్యాగింగ్ అనే నినాధంతో ర్యాలి నిర్వహించారు. ఈసందర్భంగా ర్యాలీని ఏయూ డైరెక్టర్ ఆఫ్ అడ్మిసన్స్ ఆచార్య డి.వై. నాయుడు, ఏయూ డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ బోర్డు ఆచార్య ఎన్ విజయమోహన్, ఎన్‌సిసి అధికారి డాక్టర్ యుగందర్, ఎన్ఎస్ఎస్ ఇంజనీరింగ్ విభాగం అధికారి డాక్టర్ ఆషా ఇమ్మానియల్ రాజ్ పాల్గొని జండా వూపి ప్రారంభించారు.




అనంతరం విద్యార్థులు క్యాంపస్‌లో ర్యాగింగ్ దూరంగా ఉండాలని నినాధాలు చేసారు. ఏయూ వ్యాయామవిద్యా విభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్, ఆచార్య ఎన్ విజయమోహన్ మాట్లాడుతూ త్వరలో పిజి ప్రథమ సంవత్సరం విద్యార్థులు రానున్నారని, జూనియర్ విద్యార్థులు సీనియర్స్ ను సోదర భావంతో మెలగాలన్నారు. విద్యార్థులకు ర్యాగింగ్ అనర్థాలపై వ్యాసరచన, వకృత్వ పోటీలు త్వరలో నిర్వహిస్తామని, విద్యార్థులు అందరూ పాల్గొనాలని సూచించారు. ర్యాగింగ్ రహిత క్యాంపస్‌గా తీర్చిదిద్దాలని ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి సూచించారని తెలిపారు.నేపంధ్యంలో క్యాంపస్‌లో ర్యాగింగ్ వలన నష్టంపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఏయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఎన్‌సిసి ఆధికారి ఆచార్య డాక్టర్ యుగందర్, ఏయూ ఇంటర్నేషనల్ హాస్టల్స్ చీఫ్ వార్డెన్ ఎన్ఎస్ఎస్ అధికారి ఆచార్య డాక్టర్ ఆశాఇమ్మానియల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.




Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422